
## అన్నీ కుదిరి ఆశ్రయం కుదరని పడుచుజంట గుండె గుసగుసలు

# గూడు కోసం



ఓ. విజయలక్ష్మి

మూడు వారాల చక్కని ప్రేమ కథ

(గత సంచిక తరువాయి)

### 12

పదిగంటలకి ఇందిరవచ్చి పిలిస్తే వెళ్ళి తలుపు తీసింది అప్పుడు గుర్తొచ్చింది సునీతకి తను ఫోంచేయలేదనీ, ఇందిరకి భోజనం తెచ్చి పెట్టలేదనీను. మెస్‌లో ఎనిమిది గంటలకి భోజనం పెడతారు. ఎవరయినా సినిమాలకి వెళితే రూమ్‌మేటో, పక్కగది వాళ్ళో వెళ్ళిన వాళ్ళ భోజనాలు తెచ్చి పెట్టుకోవాలి.

అందుకని "సారీ ఇందూ మరిచిపోయి నిద్రపోయాను." అంది తప్పు చేసిందానిలా.

"మీ హీరోగారితో తిరిగి బాగా అలసిపోయి వచ్చావేమో. జామ్మని నిద్రొచ్చేసింది. ఇంక అన్నమేం గుర్తొస్తుందిలే. మధ్యాహ్నం సువ్వొకసారేమయినా గది కొస్తావేమో, బర్త్‌డే విషెస్ చెపుదామని ఇదిగో ఈ కేక్స్ తెచ్చిపెట్టాను. ఇవి తినేసి పడుకో ఈ రోజుకి. నేను టిఫిన్ బాగా పట్టించే వచ్చానులే సాయంత్రం మూడు గంటలకి ఆఫీస్ నించి వచ్చి చాలా సేపు వెయిట్ చేశానీ కోసం.

"అయినా నా పిచ్చిగానీ మీ వుడ్‌బీగారీ రోజు నిన్ను వదుల్తారేమిటి? ఏమిటా దివాలా తీసిన ముఖం?

"అన్నట్టు మర్చేపోయా. సినిమాలో మీ కొలీగ్ ఒకామె కన్పించింది. ఇవాళ స్కూల్‌కి నీకో లెటరొచ్చిందని తన బాగ్‌లో వుంటే నాకిచ్చిందని నీకిమ్మని."

అంటూ ఓ ఇన్లాండు కవరు తీసిచ్చింది ఇందిర. అది సునీత వదినె రాసింది.

ఏవో మామూలు విషయాలన్నీ రాసి, చివర్లో ఇలా రాసింది: "ఈ మధ్యలో మీ అన్నయ్య నీకోసం సంబంధాలు చూస్తున్నారు. ఎంతో ఆలోచించాక నేను మీ రాజారాంని గూర్చి చెప్పాను. చిత్రంగా ఆయనేమంత ఆశ్చర్యపోలేదు. "మరీ మంచిదే అన్నీ ఆలోచించుకుని నిశ్చయించుకోగల వివేకముంది దానికి. నాకు తెలుసు. అతన్నోసారి మనింటికి తీసుకొస్తే అన్ని విషయాలు నేను మాట్లాడతానని రాయి దానికి" అన్నారు" అని రాసింది.

అతడిని నువ్వెంత ప్రేమించినా, అతనిపై నీకెంత నమ్మకమున్నా, ఒంటరి దానివి చెప్పేందుకు ఎవరూ లేరు - అందుకనిలా రాస్తున్నాను, పెళ్ళయేదాకా స్నేహాన్ని దాటి ముందుకు వెళ్ళద్దు" అని కూడా రాసింది.

ఆ ఉత్తరమే ఆమెకి కర్తవ్యాన్ని బోధించింది. అంతసేపూ ఏడ్పించిందంతా మరిచిపోయి ఒక నిశ్చయానికొచ్చింది.

ఇందిర నిద్రపోతోంది. తానొక పేపరు తీసుకుని రాజారాంకి ఉత్తరం రాయసాగింది.

"ప్రియాతిప్రియమయిన రాజా,

ఇవాళ నిజంగా చాలా దుర్దినం మనిద్దరికీ అంతటి ఏకాంతం దొరకటమే తప్పయిపోయింది ఇకమీద ఇలాంటి సంఘటనలు జరగరాదు. అంటే ఏకాంతంగా కలుసుకోకపోవటమే మంచిది.

మన పెళ్ళికి ముహూర్తం కుదిరేదాకా దయచేసి నన్ను కలుసుకునే ప్రయత్నం చెయ్యవద్దు.

ఇంతకన్నా రాయాల్సిందేంలేదు.

ఇట్లు

మీ సునీత."

ఆ వుత్తరం చాలా పుల్లవిరుపుగా వుందని ఆమెకి తెలుసు. కానీ ఈ పరిస్థితిలో తన మనసులో వున్నది అతనికి నేరుగా తెలియటానికి దొరికే మార్గం. ఇలూ, వాకిలీ కథ దేవుడెరుగు, వెంటనే పెళ్ళి చేసుకోవాలి అంతే అనుకుంది. ఒకవేళ ఇప్పుడే పెళ్ళి వద్దనే అతని అభిప్రాయం అయితే, ఇంక ఇద్దరూ కలుసుకోవటమనేది జరగదు ఎన్నాళ్ళయినా సరే. అని గటిగా నిర్ణయించుకుంది సునీత.

మరో రోజు స్కూల్‌కి ఫోన్ చేశాడు రాజారాం. సారీ చెప్పి, సాయంత్రం బస్టాండుకి రమ్మన్నాడు. సునీత కూడా రాలేను. సారీ అన్జెప్పి, రేపు పోస్‌లో ఓ లెటరొస్తుంది చూసుకొమ్మని చెప్పి ఫోన్ పెట్టేసింది.

ఆ తరువాతి రోజు మళ్ళీ ఫోన్ చేశాడు రాజారాం. "సోనీ డీయర్. ఇది చాలా అన్యాయం తెలుసా. ఒక్కసారి జరిగిన తప్పు కింత శిక్షా? నిన్ను చూడకుండా నేనెలా వుండగలననుకున్నావ్?"

ఏం పలకలేదు సునీత.

"నా మీద ఆ మాత్రం నమ్మకంలేదా సోనీ! ఇంతేనా నన్ను నువ్వు అర్థం చేసుకున్నది?"

"సారీ రాజా! నామీద నాకే నమ్మకం లేదు మిమ్మల్ని చూస్తే నా మనసు నామాట వినదు" గాద్గదికంగా అన్నది.

కొన్ని క్షణాలపాటు ఆలోచించుకుని "ఓకే. అలాగే. నీ ఇష్టమేకానీ. పెళ్ళికి నా అభ్యంతరమేం లేదు. మీ వాళ్ళకి వుత్తరం రాస్తావా? ఇక్కడే చేసుకుందామా?....ఇవనీ కూడా ఫోన్లోనే మాట్లాడాలా, బయట కలుసుకోవటానికొస్తావా" అన్నాడు నవ్వుతూ.

ఇంటికి వుత్తరంరాస్తే అన్నయ్య పెళ్ళి చేయటమంటే అనవసరంగా ఖర్చులు అవుతాయి వాళ్ళకి అనుకుని, రిజిష్టర్ మారేజే చేసుకుందామని చెప్పింది సునీత తర్వాత రాజారాంని కలిసినప్పుడు.

పెళ్ళి చేసుకుని మూడు రోజులు సెలవు పెట్టి వూరెళ్ళారు; ఇంట్లో వాళ్ళకి చెప్పడానికి.



## 13

రోజులు చాలా కష్టంగా గడుస్తున్నాయి రాజారాంకి సునీతకీ. పగలంతా డ్యూటీ చేసుకుని సాయంత్రాలన్నీ ఏ పార్కులోనో గడుపుతున్నారు. ఏదో, ఎప్పుడో ఛాన్స్ దొరికి రాజారాం రూమ్‌మేటు గదిని రాజారాంకే వదిలిపోయిన రాత్రి భార్యాభర్త లిద్దరూ కలిసి గడపటానికూడా కష్టమే. ఎందుకంటే పగలంతా ఎంత తిరిగినా రాత్రి పదింటిలోపున హాస్టల్ చేరాలి సునీత. లేటయినా, రాత్రంతా మిస్సయిపోయినా బాగా చీవాట్లేస్తుంది మేట్రన్. హాస్టల్లో వుండటం ఇష్టం కాకపోతే వెళ్ళిపో అని వార్నింగ్ కూడా ఇచ్చింది.

పెళ్ళయినా, కాకపోయినా హాస్టల్ అన్నాక రూల్సంటే రూల్సేకదా మరి. ఒకరికి ఛాన్సిస్తే అందరూ తీసుకుంటారు. కేర్‌లెస్‌గా తిరిగి హాస్టల్ పేరు చెడగొడతారు ఇదీ ఆవిడ వాదం

అందుకే ఓ వెయ్యి రూపాయలు పైన డబ్బు కూడినప్పట్నించీ పోరటం మొదలుపెట్టింది సునీత భర్త నిల్లుచూడమని. తను పెళ్ళయినప్పట్నించీ ఇంటికి డబ్బు పంపటం లేదు. వాళ్ళన్నయే వద్దని చెప్పాడు. అందుకని రాజారాంతో ట్యూషన్సు మాన్పించింది.

అన్నీ మనం అనుకున్నట్టే జరిగిపోతే ఇది జీవితమెందుకవుతుందీ? ఇల్లు, ఇల్లు అనుకుంటోండగానే మరో అవాంతరం వచ్చింది.

రాజారాంకి చిన్నప్పట్నించీ కొంత సహాయం చేసిన పెద్దమనిషి తన కూతురి పెళ్ళి చేయబోతున్నానని, వీలయితే ఓ రెండువేలు అప్పివ్వమనీ వుత్తరం రాశాడు రాజారాంకి.

ఏం చేయాలో పాలుపోలే దతనికి. అప్పిచ్చే స్తోమతు లేదనీ తానేం సహాయం చెయ్యలేననీ రాయటానికి మనసొప్పలేదు.

ఆవాళ సునీతని కలిసినప్పుడామెతో అన్నాడు: "ఏదో తనకి చేతనయినంత సహాయం చేశా డొకప్పుడాయన మీకు. ఇప్పుడు తనకు అవసరమయి వూరికేకాదు అప్పుగా అడుగుతున్నాడాయన. బొత్తిగా మొండిచెయ్యిచూపించటమేం బావుంటుంది మన దగ్గరో వెయ్యి వుందిగా అది డ్రాచేసి పంపెయ్యండి పోనీ. మనకు వీలయినంతలో కాస్త సహాయపడ్డామన్న తృప్తి మనకీ మిగుల్తుంది" అన్నదామె నిర్లిప్తంగా.

తమ అద్దె ఇంటి కార్యక్రమం వెనక్కి పడిపోతున్నకొలదీ ఆమె ఎంతగా డిప్రెస్ అయిపోతూందో రాజారాంకి తెలుసు అయినా ఏం చేయగలడు పరిస్థితులు అనుకూలించనప్పుడు.

"అన్నట్టు సోనీ! ఇవాళ మా హోటల్లో ఓ తమాషా జరిగింది తెలుసా? మామూలుగా కస్టమర్ లాగే వచ్చాడొకతను. యాభై ఏళ్ళ వయసుంటుంది. బట్టతల, కళ్ళజోడు, బాగా నలిగిపోయిన సూటు. చాలా ఓల్డ్‌ఫాషన్డ్‌గా వున్నాడనుకో.

వచ్చీరాగానే రిసెప్షన్లో "వేరీజ్‌ది మేనేజర్? అయ్‌హావ్ టు సీ హిమ్" అన్నాట్ట.

సరిగా సమయానికి మేనేజరు లేడు. నేనుగా నా దగ్గిరికి తీసుకొచ్చాడు వెయిటర్సు నవ్వుకుంటూ తమలోతాము.

"ఓహో! నువ్వు అసిస్టెంటు మేనేజరువా? వెరీగుడ్" అన్నాడు నవ్వుతూ.

నాకు నవ్వొచ్చింది. "యస్. నాపేరు రాజారాం. మీకేం సహాయం కావాలో చెప్పండి" అన్నాను.

"మరేంలేదు. నేనీమధ్యే ఈ హోటల్‌కి సంబంధించిన షేర్స్ కొన్ని కొని డైరెక్టర్ అయాను. డైరెక్టర్స్ మీటింగ్ జరిగేలోగా, ఇక్కడున్న స్టాఫ్‌నందరీన్నీ పరిచయం చేసుకోవాలని వచ్చాను. రాగానే నీతోనే నా పరిచయం మొదలు. ఓకే ఐలైక్ యంగ్ పీపుల్. వరసగా అందరికీ నన్ను పరిచయం చేసెయ్యి" అన్నాడు.

వెనకాల అంతదాకా నవ్వుతూ నిలుచున్న వెయిటర్సిద్దరూ అతని మాటలకి డంగైపోయి ఒక్క పరుగున వెళ్ళి స్టాఫందర్నీ ఒక్క నిముషంలో ఎసెంబుల్ చేశారు.

మరు నిముషంలో నేను అందరికీ అతన్ని పరిచయం చేసెయ్యటం "వెంటనే వెళ్ళి మీమీ పనులు చూసుకోండి. కస్టమర్స్‌కి కష్టం కలగకూడదు" అని హరియప్ చేసెయ్యటం జరిగిపోయాయి.

ఆఫీసంతా పరకాయించి చూసి




REGD.
వాదండి ముఖ్యంగా అలస్యమైనే
క్రమముగాకాక పోయిన బాధతో కూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
SEALED PACKING 12 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs: SEENU & CO., MADRAS-21

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.
డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 26, నార్త్ బోగ రోడ్, మద్రాసు-17

ఉచిత బహుమతి ఫోటో కెమేరా


ప్రపంచ ప్రసిద్ధి చెందిన శక్తివంతమైన 4 బాండ్ ఆల్ వరల్డ్ టెలివరల్డ్ (ఎక్స్‌పోర్టు క్వాలిటి) ట్రాన్సిస్టర్ రు. 270/-ల విలువది నెలకు రు 5/- వాయిదాపై పొందండి 2 సం॥ల గ్యారంటీ ఏ గ్రామము. పట్టణముకైనా పంపగలం నేడే ఆర్డరు చేయండి.
PRINCE AGENCIES (Regd)
P. B. No. 7126, New Delhi-110002

"ఇక్కడి విషయాలన్నీ మీటింగులో ఎలాగూ తెల్పుకుంటానుగానీ. ఈ హోటలు ఇంకా ఇంప్రూవ్ అవాలంటే. నువ్వేమి సలహాలియ్యగలవో కుప్తంగా. ప్రిసైజ్‌గా రాసి ఓ రిపోర్ట్ నాకు పంపు." అనేస విజిటింగ్ కార్డు ఒకటి ఇచ్చిపోయాడు.

ఆవేళొక రోజు మా హోటల్లో ఏమేం మార్పులు చేయాలో. ఎలా మెరుగుపరచాలో నా భావాలన్నీ చెప్పలేదూ. అవన్నీ మనీ ఎస్టిమేషన్స్‌తో సహా వేసి రిపోర్ట్ తయారు చేసి పంపుదామనుకున్నాను ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలుసు. ఈ ముసలాయన మాటకి మిగతా వాళ్ళలో ఎంత విలువ వుందో మనకి తెలియదు కదా?—

అని చెప్పటం ముగించాడు రాజారాం.

## 14

ఆవేళ స్కూల్‌కి ఫోన్ చేసి చెప్పాడు రాజారాం సునీతకి. "సారీ సోనీ! ఇవాళ రాలేను ఇవాళనించీ మా హోటల్ బోర్డు మీటింగ్ జరుగుతోంది. ఓ మూడు రోజుల పాటు నాకు బాగా పని వుంటుంది. వాళ్ళకేం కాయితాలు కావలసొచ్చినా నేను చూసి పెట్టాల్సిందే. ఇవాళ బుధవారం.... ఊఁ. ఆదివారం ఫోన్ చేసి చెబుతాను ఏ సంగతి" అని.

ఉసూరుమనిపించింది సునీతకి. మూడు రోజులు రాజారాంని చూడకుండా, మాట్లాడకుండా వుండటమంటే పిచ్చెక్కినట్లయిపోయింది. అతి కష్టం మీద ముళ్ళ మీదున్నట్లుగా గడిపిందా మూడు రోజులు ఆదివారం కోసం చూస్తూ. ఈ సారి కలవగానే ఏమయినాసరే ఎక్కడయినా ఓ పది వేలు. పదహారు వందలు అప్పు తెచ్చి అయినా ఇల్లు చూడమని చెబుదామనుకుంది. పోనీ మెడలోవున్న బంగారు దండ తీసి అమ్మెయ్యమందామనుకుంది. అది అమ్మితే ఎంతలేదన్నా ఓ రెండు వేలు వొస్తుంది. ఇలా సాగాయామె ఆలోచనలు.

మూడు రోజులూ గడిచాయి. ఆదివారం అంతా వేచి చూసింది ఫోన్ కాల్ ఏమయినా వస్తుందేమోనని.

ఏం రాలేదు. మధ్యాహ్నానికి విసిగిపోయింది. అప్పుడే నిద్ర లేచి పొద్దుటి పేపర్ని మళ్ళీ తిరగేస్తోన్న ఇందిరతో అంది. "మావారు చూడవోయ్ ఇంమా? ఇవాళ ఫోన్ చేస్తానని చెయ్యనే లేదు. మూడు రోజులయి కన్పించనూలేదు" అంది.

"అరెరే. ఇది చూడవోయ్. మీవారి హోటలు గురించి యిక్కడేదో రాశారే.

# సూర్య కిరణాలు

బ్రతుకునందు కొంత బాల్యమందు గడచు
గాఢనిద్రయందు గడచు కొంత
మేలు చేయవోయి మేలుకొన్నప్పుడె!
సూర్యరావుమాట సూటిబాట.

పనులు చేయమాని కునుకుచు కూర్చుండి
అఖిల మతనిచిత్త మనగరాదు
యత్నమేమిలేక యమరదు కార్యంబు
॥సూ॥

ఊసులాడు పాప బోసి నోటందమ్ము
కలికి అందమెల్ల కన్నులందు
ప్రకృతినిండ యలరు భగవంతునందము
॥సూ॥

'డబ్బు' డబ్బటంచు డబ్బు దాహముతోడ
తల్లి తండ్రినైన తన్ని కొట్టు
నోట్ల పిచ్చివాడు కోట్ల ప్రాణుల జంపు
॥సూ॥

మాట 'మంచి' దైన మనసులు కలియును
మాట చెడ్డదైన మనసు విరుగు
మనసు కలియ విరుగ మాట వాటమెకదా!
॥సూ॥

పలుకవచ్చు నీతి వాక్యాలు పెక్కురు
ఆచరించునట్టి అయ్య లరుదు
చెప్ప సులభమైన చేయుట సులభమా?
॥సూ॥

డా॥ కూటికుప్పల సూర్యారావు

వన్ ఆఫ్ ది బిగ్ హోటల్స్ ఇన్ సిటీ.... ఏఁవిటీ ఇది అంతా విచిత్రంగా వుందే.... హోటల్ సుజాతా బాగా నష్టాలు వచ్చి దివాలా తీసే స్థితి వచ్చేట్లుందని రాశారిక్కడ.... అరే నీకీ విషయాలేవీ తెలీవా సునీ.... మీవారేం చెప్పలేదూ?" అన్నది.

ఇందిర చెబుతున్నదేమిటో సునీతకేం అర్థం కాలేదు. రాజారాం పని చేస్తోన్న హోటల్ దివాలా తీయబోతూందని వినేసరికి గుండెలో రాయిపడింది సునీతకి. "హోటల్ మూతబడినా, మేనేజ్‌మెంటు మారినా రాజారాంకి ఉద్యోగం పోయినట్లే. భగవాన్! ఒద్దు అలా జరగరాదు ఇప్పుడు నడుస్తున్న అజ్ఞాత వాసానికి తోడు ఇదొక కష్టమా. మళ్ళీ ఎన్నాళ్ళు అవస్థపడి తిరగాలో రాజా ఉద్యోగం కోసం. నేనే ఇంత బేజారు పడిపోతే అతనెంత బెంగపెట్టుకున్నాడో. ఎన్నెన్ని ఆలోచనల్తో తల మునకలయిపోతున్నాడో అని దిగులు వేసింది.

వెంటనే కిందికి పరిగెత్తి విజిటర్స్

రూమ్‌లో వున్న ఫోన్ ఎత్తి "హోటల్ సుజాత"కి డయల్ చేసింది.


"హలో హోటల్ సుజాత ప్లీజ్' అని అవతల విన్పించగానే "ప్లీజ కనెక్ట్ మి టు ది ఎసిస్టెంట్ మేనేజర్" అంది.

అవతలున్నుంచి రాజారాం స్వరం విన్పించేసరికి ప్రాణం లేచొచ్చినట్లయింది సునీతకి.

"హలో రాజా. నేను మీరు ఫోన్ చేస్తారని చూసి విసిగిపోయి ఇలా ఫోన్ చేశాను నేనే" అంది గబగబా.

"సారీ డియర్. పని తొందర్లో ఫోన్ చెయ్యలేకపోయాను."

"రాజా! ఇవాళ పేపర్లో వచ్చిన న్యూస్ నిజమేనా? మీకు తెలిసే నాకు ఫోన్ చెయ్య



# ఆనందమార్గం

ఒక లాయరు ముద్దాయికి మాటలు నేర్పుతున్నాడు. "నేను హత్య కావాలని చెయ్యలేదని, ఆవేశంలో చేశానని శిక్ష తగ్గించమని కోరాలి నువ్వు." తలూపాడు ముద్దాయి.

మర్నాడు కోర్టులో

జడ్జి : నువ్వు చెప్పేదేమైనా ఉందా?

ముద్దాయి : మా ప్లీడరుగారు హత్య చెయ్యాలని చెయ్యలేదు. ఆవేశంలో చేశారు దయచేసి శిక్ష తగ్గించండి.

—జి వాగరాజు

★

"మా ఆయన్ని పిలవండి" అందొక ఇల్లాలు ఫోనెత్తి.

"నెంబరు ప్లీజ్" అడిగింది ఆపరేటర్ తీయగా.

"నెంబరేమిటి - నాకున్నదొకడే మొగుడు" అరిచిందా ఇల్లాలు.

—జి. వాగరాజు

★

ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటూ.

మొదటి వ్యక్తి : ఇన్ని సంవత్సరాలు కష్టపడినందుకు మావాడికి మంచి ఉద్యోగం దొరికిందండి. ఎవరొచ్చినా వాడు లేచి సీటు ఇవ్వడంట. పైగా ఎప్పుడొచ్చినా వాడి సీట్లో ఎవ్వరూ కూర్చోకూడదంట"

రెండవ వ్యక్తి : "ఇంతకీ మీవాడి ఉద్యోగమేంటం ?"

మొదటి వ్యక్తి : "డ్రైవర్"

—జి వి. రత్నం

★

హత్య చేసినందుగ్గాను ఓ ముద్దాయికి కోర్టు మరణశిక్ష విధిస్తూ "ఆఖరిసారిగా నీవేమన్నా చెప్పుకోవల్సింది ఉందా!" అన్నాడు జడ్జి.

"ఉంది" అన్నాడు ముద్దాయి

"చెప్పు" అన్నాడు జడ్జి.

ముద్దాయి : "నేను హత్య చేసింది రెండు వేల రూపాయలకి అయితే పత్రికల్లో రెండు వందల రూపాయలకని ప్రకటించారు. కాబట్టి రెండువందల రూపాయలను రెండువేల రూపాయలకు సవరించవలసిందిగా కోర్టువారిని కోరుతున్నాను.

—జి. నాగరాజు

లేదు కదూ!"

"అంతా కాకపోయినా బాగా నష్టాలు వచ్చినంతవరకూ నిజమే ఏ విషయమూ బయటికి రాకుండా రహస్యంగా మీటింగ్స్ జరుగుతున్నాయి. ఇవాళ రాత్రి. లేదా రేపు దయం అంతా తెలిసిపోతుంది."

"అంతా" అనటంలో నిరాశ ధ్వనించి నట్లనిపించింది సునీతకి.

నిముషాల్లెక్క పెడుతూ గడిపింది మరురోజు దగ్గరందాకా. ఏడుగంటలప్పుడెవరో "నీకు ఫోనొచ్చిందేవ్" అని చెబితే నిద్ర కళ్ళతో పరిగెత్తింది. రాత్రంతా నిద్ర లేదేమో తెల్లవారే కునుకు పట్టి ఏడింటిదాకా నిద్రపోయింది.

"హలో! సోనీ నువ్వేనా. నీకో మంచి న్యూస్ చెబుతాగానీ స్కూల్‌కి సెలవు పెట్టేసి శివాజీ నగర్‌కి రా. అంతా ప్రత్యక్షంగానే" అంటూ పెట్టేశాడు రాజారాం.

"ఈయనకన్నీ తమాషానే. ఇవతల మనిషి ఎంత ఏంగ్జైటీతో చచ్చిపోతున్నదీ అర్థం చేసుకోడు" అని విసుక్కుంటూ వెళ్ళి లీవ్‌లెటర్ రాసి ఇందిరకిచ్చి తయారయి బయల్దేరింది. అతనేమాటా చెప్పకపోయినా, ఆ స్వరంలో ధ్వనించిన సంతోషం చూస్తే ఉద్యోగానికొచ్చిన ముప్పేం లేదని మాత్రం తెలుస్తోంది సునీతకి.

## 15

శివాజీనగర్‌లో తమకు మొదట పరిచయమయిన చిన్న హోటల్‌కి తీసుకుని వెళ్ళాడు రాజారాం సునీతని. అంతదాకా ఏమీ చెప్పలేదు అతను.


"ఎంత పెద్ద హోటలయితే మాత్రం. మూడు రోజులు మీటింగు లేమిటి రాజా! చూడాల్సిన విషయాలు, నిర్ణయించాల్సిన పాలసీలు అన్ని వుంటాయా ?"

"ఉండవోయ్. అంత తొందరయితే ఎలా. అన్నీ వరసగా చెప్పనీ. కొత్త షేర్‌హోల్డర్, అండ్ డైరెక్టర్ ఒకాయన వచ్చి నన్ను పరిచయం చేసుకున్నాడని ఆవాళ చెప్పానా. అతను రామనాథం గారని పేరు మోసిన లాయర్ అట సిటీలో. ఇప్పుడు ప్రాక్టీసు మానేసి బిజినెస్‌లో పడ్డాడు.

"అతనిటు మొదటి మీటింగుకు ఎటెండ్ అవటంతో అటు మా మేనేజరు బాలరాజు ఆట కట్టయింది. అసలు లెక్కలు, దొంగ లెక్కలు అన్నీ బయటికి తీయించి. దుమ్ము లేపారు లాయరుగారు మొదటి రోజే

"ఆ సైనిక లాభనష్టాలన్నీ బేరీజు వేసుకుని మేనేజరుగారెంత స్వాహా చేసిందీ తేల్చుకునేసరికి మూడు రోజులు పట్టింది వాళ్ళకి.

"అంతా అయి నష్టాలు చాలా తేలి



నాయని. హోటలు వేలానికి పెట్టాలని ఆక్షన్ నోటీసు ఇవ్వమని నాకు మెమో కూడా పంపారు దానిక్కావలసిన రీతిలో ప్రకటన అదీ తయారుచేసి నేనిలా పేపరుకు పంపబోయే లోపలే. మళ్ళీ వద్దన్నారు.... ఈ గొడవేమిటో నాకేమీ అర్థంకాలేదు. అలాగే అలసి ఆఫీసు టేబిలు మీదే తల పెట్టుకుని నిద్రపోయాను.

ఉదయం ఆరు గంటలకి లాయరు గారొచ్చి నిద్ర లేపితే ఉలిక్కిపడి లేచి ఎటెన్షన్‌లో నిలుచున్నాను.

టైపిన వాక్యరుకోక ఒక కాగితం చేతిలో పెట్టాడు. కళ్ళు నులుముకుని చదివాను

"యువార్ ఎపాయింటెడ్ ఏజ్ ది మేనేజర్ ఆఫ్ హోటల్ సుజాత' ఫ్రమ్ టుడే" అని టైప్ చేసి చివర్లో మేనేజింగ్ డైరెక్టర్ అనే చోట రామనాథం అని చేవ్రాలు కనిపించింది.

ఆశ్చర్యంగా ఆయన ముఖంలోకి చూశాను "అవునోయ్ హోటల్ పని అయిపోయింది. ఆక్షన్‌లో పెడదామన్నారంతా. నేనే సగం షేర్లు తీసుకుని మేనేజ్‌చేసి. తిరిగి. బిజినెస్ సరిజెయ్యగలనని మిగతా వాళ్ళని ఒప్పించాను. నిజానికి నాకీ హోటల్ గురించి తెలిసింది చాలా తక్కువ. కాని దీనికున్న పేరు చూసి, నువ్వారోజు రాసి పంపిన రిపోర్ట్ చూసి ధైర్యం చేశాను ఏమయినా కానీ చూద్దాంలే అని.... అంతేమరి.... జీవితంలో దేనికయినా తెగింపుండాలోయ్." అని వేదాంతిలా అంటున్న ఈ లాయర్‌గారిదగ్గర సగం షేర్లు కొనగల్గిన డబ్బుందా అని ఆశ్చర్యపోయాను.

"ఇప్పుడిప్పుడిలా వస్తోంటే తెలిసింది, ఆయనదగ్గిర మా హోటల్‌లాంటివి ఓ నాలుగు కొనగలిగినంత డబ్బుందని ఎవరో అనుకుంటున్నారు."

రాజారాం అలా చెప్పుకుపోతోనే వున్నాడు సునీతకి మాత్రం మేనేజర్ అనగానే చక్కని క్వార్టర్స్ ఒకటిస్తారని ఎప్పుడో రాజారాం చెప్పిన మాట గుర్తొచ్చి చాలా సంతోషమేసింది. ఆ సంతోషంలో తన భర్త వుద్యోగపుహోదా అతని అభిప్రాయాలకి విలువా. అతని శ్రమకి ప్రతిఫలం ఇన్నీ పెరిగాయనే సంతోషం ఎందుకూ పనికి రాకుండా పోయింది. అప్పుడే కొత్త ఇంట్లో కాపురం గురించి వూహించటం మొదలుపెట్టింది

(అయిపోయింది)


ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతుల మీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20, 000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రతించండి. ఫోన్ : 395126

SUPREME CORPORATION (BANKERS)

F-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tredeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో






SPRINGFIELD AGENCIES (Regd.)

E-32 FATEH NAGAR NEW DELHI-110018

ORDER FORM ----POST TODAY----

AJP—4

*The Manager*
*Springfield Agencies (Regd.). New Delhi-110018*
*Dear Sir,*
*Please send me One Springfield Supershot-77 Air Rifle on Rs. 20 - per month instalment alongwith all the documents for possession. As per your instalment system I agree to pay the instalments regularly.*

NAME.......................... AGE......YEARS
ADDRESS..........................................
P.O............... PIN ☐☐☐☐☐☐ DIST...........
OCCUPATION................ SIGN..............

FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS
DO NOT SEND ANY ADVANCE WITH THIS ORDER